# సద్దుల బతుకమ్మ సంబురం



బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఉట్నూర్, అక్టోబర్ 11: ఉట్నూర్‌లో శుక్రవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో మహిళలు బతుకమ్మలను పేర్చి వినాయక్ చౌక్‌లో ఒక చోట చేర్చి ఆడిపాడారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రముఖులు హాజరయ్యారు. బతుకమ్మలతో పాటు దుర్గాదేవి శోభాయాత్రను నిర్వహించి స్థానిక గంగన్నపేట చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రమేశ్, సభ్యులు పాల్గొనగా డీఎస్పీ నగేందర్, సీఐ మొగిళి, ఎస్ఐ మనోహర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల ప్రగతి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- రూ.15లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ



ఈస్పూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, అక్టోబర్ 11 : బీఆర్ఎస్ హయాంలోనే మారుమూల గ్రామాలు ప్రగతి సాధించాయని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం నేరడిగొండ మండలం ఈస్పూర్ గ్రామంలో రూ.15 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సమస్యలను విస్మరిస్తున్నదని విమర్శించారు. ప్రజలు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుంటే పట్టించుకోకుండా కమీషన్ల కోసం వచ్చే ప్రాజెక్టులపై దృష్టి సారించిందని మండిపడ్డారు. యాసంగి సీజన్ ప్రారంభమైన ఇప్పటికీ రైతు భరోసా రెండు దఫాలు ఇవ్వకపోవడం, రుణ మాఫీ పూర్తి చేయకపోవడం రైతులను మోసగించడమే అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై చర్యలు శూన్యమని, అపరిశుభ్రతతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎమెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జాదవ్ రమేశ్, రాథోడ్ సవాయిరాం, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### భక్తి మార్గంలో నడవాలి

నేరడిగొండ, అక్టోబర్ 11 : ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సూచించారు. శుక్రవారం మండలంలోని రాజురా, ఈస్పూర్, బుగ్గారం(బీ), సావర్గాం, పెద్ద హనుమాన్ వద్ద దుర్గామాతను ఆలయాల వద్ద దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేకు భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంబేకర్ పండరి, నాయకులు బాబులాల్, రాథోడ్ సురేందర్, జాదవ్ మహేందర్, తలమడుగు మండల నాయకులు ప్రకాశ్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాములు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

### ఆత్మహత్యల నివారణపై చైతన్యం కల్పించాలి

బోథ్, అక్టోబర్ 11: యువకుల ఆత్మహత్య నివారణకు గ్రామాల్లో చైతన్యం కల్పించాలని సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్ శుక్రవారం తహసీల్దార్ సుభాష్ చందర్‌కు వినతిపత్రం అందజేశారు. మద్యం, గంజాయి, గుడుంబా లాంటి వాటికి బానిసలై యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుందన్నారు. గ్రామాల్లో వీటి కోసం తక్షణ చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఇక్కడ రైతు నాయకుడు లింగారెడ్డి ఉన్నారు.

### సమీకృత ఆదర్శ గురుకులం ఏర్పాటు చేయాలి

ఉట్నూర్, అక్టోబర్ 11 : ఉట్నూర్ డివిజన్ కేంద్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సమీకృత ఆదర్శ గురుకులం ఏర్పాటు చేయాలని సాధన కమిటీ నాయకులు శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ గురుకులం ఏర్పాటుతో పేదలకు ఉన్నత విద్య అందుతుందన్నందున స్థలాన్ని పరిశీలించాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ యువరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సాధన కమిటీ నాయకులు శంకర్, చంద్రయ్య, రమేశ్, ఉమేశ్, మహేందర్, రాజేశ్వర్ ఉన్నారు.

### పాలకుల నిర్లక్ష్యంతోనే నిధులు వెనక్కి

భైంసా, అక్టోబర్ 11 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి కేసీఆర్ ప్రభుత్వం రూ. 40 కోట్ల నిధులు మంజూరు చేసిందని, మంజూరైనా నిధులు వెనక్కి పోవడం ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యమేనని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు డా. కిరణ్ కొమ్రేవార్ అన్నారు. శుక్రవారం భైంసాలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కలెక్టర్ ఖాతాలో ఉన్న వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్లిందని ఆరోపించారు. ఈ నిధులను వెంటనే వెనక్కి రప్పించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అంతేగాకుండా బాసర గోదావరి వద్ద భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రపరచాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

### రైతు బిడ్డ ఎప్పుడూ విజేతనే

తాంసి(భీంపూర్), అక్టోబర్ 11: ఆరుగాలం కష్టపడి లోకానికి అన్నదాత అయ్యే రైతుబిడ్డ ఎప్పుడు విజేతగానే ఉంటాడని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో రైతు కుటుంబానికి చెందిన మస్కరి చంద్రకాంత్ ఎలాంటి కోచింగ్ లేకుండా ఎస్జీటీగా ఉద్యోగం సాధించగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, దుర్గా కమిటీ ప్రతినిధులు సంతోష్, ఆరిఫ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, రమేశ్, గంగయ్య పాల్గొన్నారు.

### నేడు గంగమ్మ చెంతకు దుర్గామాతలు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 11 : నిర్మల్‌లోని 42 వార్డుల్లోని వివిధ ఆలయాలు, మండపాలు, సంఘ భవనాల్లో కొలువుదీరిన దుర్గామాతలు తొమ్మిది రోజుల పాటు తొమ్మిది అవతారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కుంకుమ పూజలు, హోమాలు, గాజుల పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని అన్నదానాలు చేశారు. శనివారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగించి స్థానిక చెరువులు, గోదావరిలో భక్తులు నిమజ్జనం చేయనున్నారు.

### దేవరకోట ఆలయ చైర్మన్‌గా కొండ శ్రీనివాస్

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 11 : నిర్మల్‌లోని దేవరకోట దేవస్థాన పాలకవర్గ చైర్మన్‌గా కొండ శ్రీనివాస్, బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయ పాలక వర్గ చైర్మన్‌గా కుడకల శ్రీకాంత్‌లు నియామకమయ్యారు. తమ నియామకానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, ఇన్‌చార్జి మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు, పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్నుకు కృతజ్ఞతలు తెలిపారు.

### సీలింగ్ ఫ్యాన్లు అందజేత

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 11 : నర్సాపూర్ (జీ) మండలం గొల్లమాడ గ్రామంలోని నర్సింహ స్వామి కల్యాణ మండపానికి సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ 15 ఫ్యాన్లు ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం 15 సీలింగ్ ఫ్యాన్లతో పాటు, రూ. 5 వేలు గ్రామ పెద్ద సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఆర్గనైజర్ సాహెబ్ రావ్, సీఈఓ అనిల్, పీఆర్వో క్రాంతి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్, సయ్యద్ సలీం, విశ్వనాథ్, భీంఆర్మీ సాయినాథ్ పవార్, సోన్‌కాంబ్లే అవినాశ్, భీం ఆర్మీ అరవింద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### మంత్రిని కలిసి మాజీ ఎమ్మెల్యే

భైంసా, అక్టోబర్ 11 : మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి హైదరాబాద్‌లోని కార్యాలయంలో మంత్రి సీతక్కను శుక్రవారం కలిసి వినతి పత్రం అందించారు. బాసర అమ్మవారికి రూ. 42 కోట్లు ప్రభుత్వం వెనక్కి తీసుకున్నదని ఈ నిధులను తిరిగి కలెక్టర్‌కు పంపాలని కోరారు. నిధులు తిరిగి నిర్మల్ కలెక్టర్‌కు పంపడం జరుగుతుందని త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఆమె తెలిపినట్లు ఆయన తెలిపారు.

### రావణ దహనం మానుకోవాలి

నార్నూర్, అక్టోబర్ 11 : విజయ దశమి రోజున రావణ దహనం చేయవద్దని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కుమ్రం భీం విగ్రహం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదివాసీ ఆరాధ్య దైవమైన రావణ దహనాన్ని నిర్వహిస్తే సహించబోమని, ఆదివాసీల గురువని గుర్తు చేశారు. రావణ దాహనం నిర్వహించవద్దని కోరారు. రావణుడి చరిత్రను తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామారావ్, మండలాధ్యక్షుడు పూసం ఇస్రూ, నాయకులు వినోద్, హీరాలాల్, బాపురావ్ పాల్గొన్నారు.

### దుర్గాదేవి నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి

భైంసా, అక్టోబర్ 11 : దుర్గాదేవి నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ దీపాలు, క్రేన్ ఏర్పాటు చేసి నిమజ్జనం శాంతియుతంగా జరిగేలా చూడాలన్నారు. బాసర గోదావరి ఘాట్ వద్ద ఏర్పాట్లు అధ్వానంగా ఉన్నాయని చెత్తను శుభ్రం చేసి పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. ఇక్కడ విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి నవీన్, నగర ఉపాధ్యక్షులు రంగు శ్రీనివాస్, రాజేందర్, రాందాస్, సుధాకర్, దేవీదాస్ ఉన్నారు

### డీఎస్సీలో సత్తా చాటిన వారికి సన్మానం

భైంసా, అక్టోబర్, 11 : భైంసాలోని దరాబ్జీ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో డీఎస్సీలో సత్తా చాటిన వారిని శుక్రవారం మోహన్ రావు పటేల్ సన్మానించారు.

# ఘనంగా విద్యావంతుల, ఉద్యోగస్తుల సమ్మేళనం



సన్మాన కార్యక్రమంలో వక్తలు

సారంగాపూర్, అక్టోబర్ 11: జామ్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం విద్యావంతుల, ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను ఆవరోధించాలన్నారు. గ్రామ విద్యార్థులకు ఉద్యోగాల్లో, విద్య కోసం అన్ని రకాలుగా సహాయం చేస్తామన్నారు. గ్రామంలో ఇటీవల ఉద్యోగాలు, విద్య, వైద్య కోర్సుల్లో సీట్లు పొందిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి మెమోంటోను అందజేశారు. ఇందులో అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళీ, ఆర్టీవో దాత్రిక రమేశ్, రవి కుమార్, కవి, విద్యావేత్త దేవరావ్, గ్రామ విద్యావంతుల, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ విలాస్, నాయకులు రాజేశ్వర్, నారాయణ పాల్గొన్నారు.

# కోళ్ల పరిశ్రమ ప్రారంభం



కోళ్ల పరిశ్రమను పరిశీలిస్తున్న నిర్మల్ అదనపు కలెక్టర్, అధికారులు

దిలావర్‌పూర్, అక్టోబర్ 11 : సిర్గాపూర్ గ్రామంలో పీఎంఈజీపీ కింద మంజూరైన కోళ్ల పరిశ్రమను శుక్రవారం నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోళ్ల పరిశ్రమతో పాటు పౌల్ట్రీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు గాను సబ్సీడిపై నిధులు అందిస్తుందని అన్నారు. ఆసక్తి గల వారు వినియోగించుకోవాలని సూచించారు. సిర్గాపూర్ గ్రామంలో రూ. 20 లక్షలతో కోళ్ల పెంపకం పరిశ్రమను ఏర్పాటు చేశామని దీనికి ప్రభుత్వం 35 శాతం సబ్సీడి అందించిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణరాణి, ఎంపీవో గోవర్ధన్, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముథోల్‌లో సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

ముథోల్, అక్టోబర్ 11 : ముథోల్‌లో సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీ సర్పంచ్ రాజేందర్‌తో పాటు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని వాపోయారు. దళారులకు పండిన పంటను అమ్ముకొని భారీగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందిం చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 11: నిర్మల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు పార్టీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

### ఏపీఎంలకు సన్మానం

తలమడుగు, అక్టోబర్ 11: మండలంలోని ఐకేపీ ఏపీఎంగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న స్వామిని శుక్రవారం ఐకేపీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. అలాగే మావల నుంచి బదిలీపై వెళ్తున్న ఏపీఎం చంద్రశేఖర్‌ను స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఐకేపీ సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

నార్నూర్, అక్టోబర్ 11 : మండల కేంద్రంలోని ఆరద్యనగర్‌లో కొలువుదీరిన దుర్గామాత మండపంలో స్థానిక నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం కోసం మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ రూ.7వేలు కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హేమలత బ్రిజ్జిలాల్, సహకార సంఘం డైరెక్టర్ దుర్గే కాంతారావు, నాయకులు దేవ్‌రావ్, శాంతారావ్, కేశవ్‌రావ్, అరవింద్, సుమేశ్, ఉత్తమ్, కమలాబాయి, పద్మబాయి, కవితబాయి పాల్గొన్నారు.

### మరింత ఎత్తుకు ఎదగాలి

కుంటాల, అక్టోబర్ 11 : ఇటీవల వెలువడిన డీఎస్సీ 2024 ఫలితాల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన సంపత్, ప్రశాంత్, మహ్మద్, సాయికిరణ్, సృజన, విశాల, విజయలక్ష్మిలకు శుక్రవారం కల్లూరు ఉద్యోగుల సంఘం (కేఈఏ) ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ముత్యం, బర్కుంట నవీన్, గట్టుపల్లి నవీన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గౌడ కులస్థులకు సేఫ్టీ కిట్లు అందజేత



కిట్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 11 : నిర్మల్ నియోజవర్గానికి చెందిన గౌడ కులస్థులకు ఇటీవల శిక్షణ అందించారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న గౌడ కులస్థులకు శుక్రవారం బీజేపీ సభాపక్ష నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గౌడ కులస్థులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలు నివారించాలి

బోథ్, అక్టోబర్ 11: రైతులు, కౌలు రైతులు పంట సాగు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, రైతుల ఆత్మహత్యలు నివారించాలని రైతు ఆత్మహత్య నివారణ కమిటీ, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. శుక్రవారం మండలంలో ఆత్మహత్య చేసుకున్న రైతుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా బొర్రన్న మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతు బీమాతో పాటు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 194 జీవో ప్రకారం రూ.6 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సురేందర్, విక్రమ్, రైతులు ఉన్నారు.

# ధ్యాన మందిరాభివృద్ధికి కృషి

తలమడుగు, అక్టోబర్ 11 : మండల కేంద్రంలోని శ్రీ పూలాజీ బాబా ధ్యాన మందిరాభివృద్ధికి కృషి చేస్తానని వ్యాపారవేత్త సామాజిక కార్యకర్త కాటిపెల్లి వసంత్ రెడ్డి అన్నారు. ధ్యాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో ధ్యాన కేంద్రం ఏర్పాటు చేసి దాదాపు 27 సంవత్సరాలు అవుతుందన్నారు. ఇందులో గ్రామానికి చెందిన దాదాపు 200 మంది భక్తులు ప్రతి రోజూ ధ్యానం చేయడం ఎంతో అభినందనియమన్నారు. ధాన్య మందిరానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ఆయనను ధ్యానం కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కాటిపల్లి సురేశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, మాజీ ఎంపీపీ దేవన్న, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్‌రావ్, గ్రామ పెద్ద తాటిపల్లి అశోక్ రెడ్డి, వ్యాపారవేత్త భగవంతరావ్, కిషన్‌రావ్, సభ్యులు పాల్గొన్నారు.

### డాక్టర్ పట్టా పొంది పేదలకు సేవ చేయాలి

ఉట్నూర్, అక్టోబర్ 10 : డాక్టర్ పట్టా పొంది పేదలకు సేవ చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఇటీవల నార్నూర్ మండలానికి చెందిన పేద విద్యార్థి పూసం అశోక్ ఎంబీబీఎస్ సీటు సాధించడంతో సన్మానించారు. అలాగే తనవంతు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

**GOVERNMENT OF TELANGANA**
**TELANGANA VAIDYA VIDHAN PARISHAD**
**GOVERNMENT AREA HOSPITAL BHAINSA DIST. NIRMAL**

**No.78TVVP-AHB/2024** **Dt.11.10.2024**

**SHORT OPEN TENDER NOTICE**

**Sub:** TVVP - Shopping Complex Area Hospital Bhainsa-called for fresh tenders to (2) shops situated at Government Area Hospital premises Bhainsa - Reg.

**Ref:** 1. Rc.No.TVVP/13763/2022 Office of the Collector and District Magistrate, nirmal Dated: 18.02.2023
2. Note: 01/TVVP-AHB/2024 approval of the Additional Collector (Local bodies) Nirmal District on 20.01.2024
3. Note 04/TVVP-AHB/2024 approved the collector & District Magistrate, Nirmal on 05.03.2024.
4. Note 21/TVVP-AHB/2024 approval of the Additional Collector (Local Bodies) Nirmal District on 08.10.2024.

It is to inform to general public that it has been proposed to lease Two (02) shops in the commercial complex of TVVP, Government Area Hospital Bhainsa Nirmal District under public auction and the will be leased for Five (5) years on monthly rental basis on dt: 18.10.2024 at 10.30 Am in the premises of O/o. Government Area Hospital Bhainsa. Those who are interested can The open auction will be conduct on monthly fixed rent and the highest successfull bidder will be allot the shop. The terms and conditions of the tenders as follows.

1. Application starts from : **14.10.2024**
2. Last Date of Application : **17.10.2024**
**(along with Application Fee : Rs.10,000/-**
**(Rupees Ten Thousand Only)**
3. Date of Open Auction : 18.10.2024
**(Participate the Open auction along with security deposit of Rs.10,00,000/-)**
**(Rupees Ten Lakhs Only)**

The following are the details of Shops under tender:

| Sl.No. | Location | Shops No.s | Security Deposit |
|---|---|---|---|
| 1. | Government Area Hospital Bhainsa | 03 and 09 | Rs.10,00,000/- (Rupees Ten Lakhs only) for each shop |

**Shops No.1 to 10 Monthly Rent 25,000/- (Rupees Twenty Five Thousand Only) per shop.**

Those who are interested in the Tender Auction for above said shops should follow the following instructions.

**1)** Those who are willing to participate should be paid application fee of Rs.10,000/- **(Rupees Ten Thousand only) D.D. in favor of NHM TVVP AREA HOSPITAL BHAINSA NIRMAL DISTRICT** this amount will not be refunded.

**2)** Submit the application from along with the security deposit Rs.10,00,000/- (Rupees Ten Lakhs only) and the Hon'ble High Court has issued conditions is modified to the extent that the successful bidder should deposit the monthly rent for a period of twelve (12) order writ petition No. 18335 of 2022. The rent amount of (12) months should be paid in one installment by the successful bidder immediately after the auction in the shop of Demand Draft in favor of **NHM TVVP AREA HOSPITAL BHAINSA NIRMAL DISTRICT** on Dt.19.10.2024 by 5.00 P.M nature/ type of business should be mentioned in the application form.

**3)** Further entry pass will be provided to Participate in this auction. Those who don't pay the security deposit of **Rs.10,00,000/-** (Rupees Ten Lakhs only) will be eliminated or rejected from Pariticipating in the auction.

**4)** Only one shop will be allotted to one family. This tender will be valid for only (5) years and the monthly rent for shops of (12) months should be paid in one installment at time by successful bidder as per given schedule. Further shop can be renewed as per the Government rules and regulations.

**5)** The Auction will begin from Rs.25,000/- (Rupees Twenty Five Thousand only) monthly rent to each shop and the highest monthly rent bidder will be allotted the shop. The person for whom the shop will be allotted in this tender, should enter into agreement by way of registered lease deed with his/her peron amount or else the security deposit of **Rs.10,00,000/-** (Rupees Ten Lakhs Only) will not be refuned. In that case, the shop will be allotted to the second bidder who was in the next position in serial number in the auction for the same amount as of the first bidder.

**6)** Those who got shop under this tender should inform before (3) months to vacate the shop. The security deposit of **Rs.10,00,000/-** (Rupees Ten Lakhs) will be refunded at the time of Vacant of the Shop.

**7)** The security deposit of Rs.10,00,000/- (Rupees Ten Lakhs) DD will be refunded to the unsuccessful bidder immediately after completion of open auction on dated 18.10.2024.

**8)** Those who got the shop under tender are not allowed to run Automobiles, Hotels, Bar & Restaurant, and Diesel servicing centers etc or any hazardous activities.

**9)** Those who got shop under this tender for (5) years should not be given sub-lease/sub-let to any other party. If given tender will be cancelled and re auction will be conducted.

**10)** Expenditure incurred in getting electricity connection should be borne by the bidder.

**11)** No charges or alterations to the shops are allowed under any circumstances without any prior information to this office, if done the lease agreement will be cancelled.

**12)** All rights are reserved with Telangana Vaidya Vidhana Parishad for Cancelling the tender without show causing the reason for rejection

**Sd/- CIVIL SURGEON & MEDICAL SUPD.GOVT. AREA HOSPITAL, BHAINSA, DIST. NIRMAL**

# ఘనంగా దేవిశరన్నవరాత్రులు



బోథ్: ఎంపీకి జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు

బోథ్/తాంసి(భీంపూర్), అక్టోబర్ 11 : బోథ్, భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామంలోని దుర్గామాత మండపాల వద్ద ఎంపీ నగేశ్ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మండప నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు.

బోథ్, అక్టోబర్ 11 : సొనాల రామాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం గ్రామంలో సీతా రామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తుల విగ్రహాలను పల్లకీలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సొనాలతో పాటు పార్డి(కే) దుర్గామాత మండపాల్లో హోమం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ జీవీ రమణ, పార్డి(కే)లో గ్రామ పటేల్ అమృత్‌రావ్, పెందూర్ జైతు స్వామి, భూమన్న, బాదిరావ్, భక్తులు పాల్గొన్నారు.

జైనథ్, అక్టోబర్ 11 : మండలంలోని గిమ్మా, పెండల్‌వాడ, జైనథ్, ఆనంద్‌పూర్ గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆనంద్‌పూర్‌లో లక్కీడ్రాలో గెలుపొందిన భక్తులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్‌పూర్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం పోతారెడ్డి, రాహుల్ రెడ్డి, సుభాష్ రెడ్డి, బింగి పోతన్న పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, అక్టోబర్ 11: ఇంద్రవెల్లిలోని రాధాకృష్ణ మందిరం ఆవరణలో కొలువుదీరిన దుర్గాదేవి మండపంలో ఆలయ మహారాజ్ రాందాస్ మహారాజ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే దంపతులు హోమం నిర్వహించారు.

తలమడుగు, అక్టోబర్ 11: తలమడుగులో శుక్రవారం బోనాల పండుగ నిర్వహించారు. శ్రీ లక్ష్మీవేంకట్వేర స్వామి ఆలయం నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా సర్వజనిక్ దుర్గామాత మండపం వద్ద చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. దేవాపూర్ గ్రామంలో శ్రీ నవశక్తి దుర్గా మండలి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

బజార్‌హత్నూర్, అక్టోబర్ 11: బజార్‌హత్నూర్‌లోని హనుమాన్ ఆలయ ప్రాంగణం, గాంధీనగర్ కాలనీ, దేగామ గ్రామంలోని దుర్గమాత మండపాల వద్ద మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు.

బేల, అక్టోబర్ 11 : చప్రాల గ్రామంలో చండీ హోమం నిర్వహించారు. నవరాత్రుల చివరి రోజు సందర్భంగా దుర్గాదేవి మండపం వద్ద గ్రామంలోని 9 జంటలతో ఈ కార్యక్రమాన్ని పూజారి సమక్షంలో జరిపారు.

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 11 : బోయవాడ దుర్గామాత మండపం ఆవరణలో నరహరి పంతులు ఆధ్వర్యంలో భవాని భక్తులు చండీ హోమం నిర్వహించారు.

ముథోల్, అక్టోబర్, 11: ముథోల్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల వద్ద హోమాలు నిర్వహిస్తున్నారు.

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 11: నిర్మల్‌లోని శాంతినగర్ కాలనీలో హనుమాన్ ఆలయంలో దుర్గామాతకు భక్తులు 54 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద లలితా సహస్రనామ కుంకుమార్చన పూజలు నిర్వహించారు.

### తవ్వకాల చోట సందర్శన

తలమడుగు, అక్టోబర్ 11: మండలంలో దేవాపూర్, కజ్జర్ల గ్రామాల్లో అక్రమంగా తరలిస్తున్న మొరంపై శుక్రవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన 'గుట్టలను కొల్లగొడుతున్నారు' అనే కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం రాత్రి తహసీల్దార్ రాజమోహన్ తవ్వకాల జరుగుతున్న చోటుకు వెళ్లారు. తవ్వకాలు జరిగినట్లు గుర్తించారు. తవ్వకాలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్ఐ రోహిదాస్, సిబ్బంది ఉన్నారు.

## నాందేడ్ నుంచి ఆమ్లాకు ప్రత్యేక రైలు

ఎదులాపురం, అక్టోబర్ 11 : ధర్మ పరివర్తన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్ర, శనివారాల్లో నాందేడ్ – ఆమ్లా– నాందేడ్ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల విభాగం అధికారులు తెలిపారు. శుక్రవారం ప్రత్యేక రైలు (నం.07025) నాందేడ్‌లో రాత్రి 9 గంటలకు బయలుదేరి ముద్కేడ్, బోకర్, హిమాయత్ నగర్, సహస్రకుండ్, కిన్వట్, ఆదిలాబాద్, పిప్పల్‌కోటి, నాగ్‌పూర్, ఆమ్లా శనివారం ఉదయం 11 గంటలకు చేరుకుంటుంది. శనివారం ప్రత్యేక రైలు (నం.07026) ఆమ్లా నుంచి రాత్రి 8 గంటలకు బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో అదే స్టేషన్ల మీదుగా ఆదివారం ఉదయం నాందేడ్ చేరుకుంటుందన్నారు.

### ఆలయ అభివృద్ధికి కృషి

భైంసా, అక్టోబర్ 11 : గట్టుమైసమ్మ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం గట్టుమైసమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. ఆలయాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని, మెట్ల నిర్మాణం, ఆలయం చుట్టూ సీసీ వేయడంతో పాటు షెడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, భీంరావ్, ఆలయ నిర్వాహకులు ఉన్నారు.

### విజయదశమి ఉత్సవాలు

భైంసా, అక్టోబర్ 11 : భైంసాలో ఆర్ఎస్ఎస్ 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100వ సంవత్సరం లోకి అడుగిడుతున్న సందర్భంగా శుక్రవారం గాంధీ గంజ్‌లో విజయ దశమి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డా. జాదవ్ అనిల్ కుమార్, ఆర్ఎస్ఎస్ హిందూ జాగరణ, సహ సంఘటన్ మంత్రి దేవేందర్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం

తాంసి, అక్టోబర్ 11 : ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో కప్పర్ల గ్రామానికి చెందిన ఏలేటి జ్ఞానప్రగతి, గంగసాగర్, అశ్వక్, శైనిలు తమ సత్తా చాటి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికయ్యారు. అలాగే సుంక వంశీ, పొగుల శివ అగ్నిపథ్‌కు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో గ్రంథాలయ, ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో వారిని, వారి తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.